

# జైహింద్

—తులసి బాలకృష్ణ

మూఢ నమ్మకాలవల్ల తన దేశ ప్రజలకు వేళకు గుప్పెడు మెతుకులు, సిగ్గుని కప్పుకోవడానికి యింత గుడ్డ, తలదాచుకోవడానికి ఓ వాలుగ్గజాల తడికముక్క దొరకుతాయంటే-తనకు నమ్మకం లేకపోయినా, ప్రతిఘటించే వాడు మాత్రం కాదు జైహింద్. వున్న మెతుకుల్నీ, గూడునీ, గుడ్డనీ కూడా మూఢ నమ్మకాల్లో పడి నష్టపరుచుకుంటున్నారే-అనేదే అతని బాధ.

అందుకనే తన ఆదర్శాలతో ఏకీభవించే మెరికల్లాంటి పాతిక మంది యువకుల్ని కూడదీసుకుని-మూఢనమ్మకాలని, అన్యాయాలని ఎదుర్కొనే కార్యక్రమం ప్రారం

ఖించాడు జైహింద్.

లంచాలు తినే ఎంప్లాయిమెంటు ఆఫీసర్ని పట్టిగ్గా తన్నాడు. బ్లాక్‌లో సినిమా టిక్కెట్లు అమ్మే అప్పారావు ముఠానీ, అమ్మించిన 'సుందరి' సినిమా హాలు మేనేజర్ని మక్కెలు విరగ్గొట్టాడు. పని మనిషిని రేప్ చేసిన జమీందార్ పాపారాయుడ్ని జంక్షన్‌లో మఱ్ఱి చెట్టుకి తలక్రిందులుగా వ్రేళ్ళాడ దీసాడు. నిత్యావసర వస్తువులు దాచిపెట్టిన నిత్యానందాన్ని రెండెడ్ల బండి చక్రానికి కట్టి బండిని తోలే శాడు....ఇలా రౌడీలకి, మోస గాళ్ళకి సింహ స్వప్నమయి కూర్చు న్నాడు.

సర్వ రోగాలను, సర్వ పాపా లను తన మహిమతో పటాపంచలు చేసి, మోక్ష ప్రాప్తి నొసగే సర్వ శక్తి సంపన్నుడు, కలియుగ శ్రీ కృష్ణుడు అని వూరూరా భక్తి బృందాలచే కీర్తింపబడే 'బాబా' గారు కోమటివారి సత్రంలో భక్తు లకు దర్శనమిచ్చి, పాప విము క్తుల్ని చేస్తున్నారని వినగానే వుగ్రుడయ్యాడు జైహింద్. 'ఈ అవకాశం పోనీయకూడదు' అను కున్నాడు—పళ్ళు పటపటా కొరు కుతూ. శిష్యుడు శివరావుని పం పించి, అతగాడు చేస్తూన్న పను లేవిటేవిటో చూసిరమ్మన్నాడు.

* * *

కొడుకువైపు కోపంగా తిరి గారు జగన్నాధంగారు.

"అరవై ఏళ్ళు పైబడ్డాక యిప్పుడట్రా నీ నుంచి నేను ఏది మంచో, ఏది చెడో నేర్చుకో వలసింది? పదిమందినీ పోగుచేసు కుని, మోసపు వెధవల్ని తన్నా వంటే—నీ కొక్కడికే ఎందు కొచ్చిన తాపత్రయం అనిపించినా ఏదో మంచి పనేలే అని సర్దుకు పోయాం. నిన్నెదుర్కొనే వాడె వడూ లేకపోయేసరికి కళ్ళు నెత్తి మీదకుపోతున్నట్లున్నాయి కాబోలు- మేము కలియుగ దైవంగా భావించే 'బాబా' గార్నే ఎదు ర్కుంటా నంటున్నావు. ఆయ నేమీ బ్లాకులో టిక్కెట్లమ్మే అప్పారావు, షావుకారు నిత్యా నందం కాదు—నీ ఆటలు సాగ డానికి. సర్వ శక్తి సంపన్నుడు, తపోనిష్ఠాగరిష్టుడూ ఆయన భగ వత్ స్వరూపం. చేతనయితే చేతు లెత్తి నమస్కరించు, కాకపోతే ఆయన జోలికి పోక నీ గొడవేదో నువ్వుఏడువ్. ఆయనని మనస్సులో నైనా కించిత్తు అవమానకరంగా వూహిస్తే మన వంశం సమూలంగా నాశనమై పోతుంది. జాగ్రత్త!"

అని కళ్ళెర్రజేసి, హెచ్చరించాడు.

వెటకారంగా గట్టిగా నవ్వాడు జైహింద్.

"డాక్టరు వై యుండీ నువ్వే హేతువాదివి కానప్పుడు, సామాన్య జనం ఆ మోసగాడ్ని మూర్ఖంగా నమ్మటంలో ఆశ్చర్యం ఏముంది నాన్నా?"

"జైహింద్! చెప్తున్నాను మళ్ళీ. తప్పు మాటలు మాట్లాడవద్దు. నీకు యిష్టం కానంతలో దేవుడ్నే దూషించే హక్కు నీకు లేదు."

"హుం-దేవుడు! ఎవరు నాన్నా దేవుడు? 'భక్తురాండ్ర'వి అందమైన ముసుగు కప్పిన చక్కని చెక్కిల మధ్య, మూర్ఖ శిష్యుల సేవల్ని చిరునవ్వుతో అనుభవిస్తూ, హంస తూలికాతల్పం మీద, ఒంటికి రాసుకున్న అత్తర్ల గుబాళింపుల్లో సొక్కి సోలుతూ, 'అంతా మాయ' అంటూనే ఆపిల్ జ్యూస్ సేవించే వాడా దేవుడు? మంగళ సూత్రంతో సహా శరీరం మీదున్న ప్రతి బంగారు అణువునీ అమాయక స్త్రీల నుంచి విలువ దోపిడీ కోరేవాడా దేవుడు? భర్తతో తగవులాడి, తన మాయలో పడి వచ్చిన స్త్రీలను మరింత మూర్ఖంలో పడదోసి, శాశ్వతంగా వారి భర్తలకు దూరం చేసేవాడా దేవుడు? చెప్పండి!" ఆవేశంతో వూగిపోయాడు జైహింద్.

అంతకు మించిన కోపంతో తూలిపోయారు జగన్నాథంగారు.

రివ్వున వచ్చి, విసురుగా చెయ్యి పైకెత్తారు కొడుకు పైకి.

"ఏమండీ!" అని మాత్రం అని ఎటూ చెప్పలేక, నోట్లో చీర కొంగుని కుక్కుకుని, వరదలా పొంగి వస్తున్న దుఃఖాన్ని దిగ మ్రింగుకోవడానికి విఫల ప్రయత్నం చేసింది సీతమ్మగారు. అటు భర్త—ఇటు కొడుకు. ఇద్దరివీ ఉత్తర దక్షిణ ధృవ మన స్తత్వాలు. మధ్యలో తను నలిగిపోతోంది. ఇద్దరికీ నచ్చ జెప్పగల తెలివితేటలు తనకు ప్రసాదించలేదు ఆ భగవంతుడు. సప్త సముద్ర జలానికి సమానమయినంత దుఃఖాన్ని మాత్రం కడుపులో ఇమిడ్చాడు.

"సీతా! ఇప్పుడే చెప్తున్నాను విను. వీడికి ఈ యింట పచ్చి మంచి నీళ్ళు కూడా పుట్టడానికి వీల్లేదు. ఈ వెధవ, పాపి—ఈ యింటి గడప తొక్కడానికి అర్హుడు కాదు." ఆవేశంతో వెర్రెక్కిన వాడిలా అరిచారాయన.

శివమెక్కిన వాడిలా చిందులు వేస్తున్నారు.

"ఏమండీ! ఆవేశపడకండీ. నేను వచ్చిచెబుతాను వాడికి." దగ్గరగా వచ్చి బ్రతిమలాడ సాగిందీ ఆవిడ.

"ఈ విషయంలో ఎవరు ఏం చెప్పినా నా నిర్ణయం, నమ్మకం మారదమ్మా! నేను ఆ బాబాని ఎదుర్కొని తీరతానంతే!" నిటారుగా నిలబడి, పిడికిళ్ళు బిగించి, నొక్కి పలికాడు జై హింద్.

"విన్నావటే — విన్నావటే. ఇంకా ఏవిటే నీ మూర్ఖత్వం. ఎన్ని పాపాల ఫలమో ఈ దుర్మార్గుడు పుట్టాడే మన కడుపున. ఒరేయ్! పో—ఇంక జన్మలో నీ మొహం చూపించకు. నా దృష్టిలో నువ్వు చచ్చావ్....యస్....యు


శ్రీ బాలాజీ వైద్యశాల

సెక్స్ స్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర

మార్వాడీ గుడివద్ద, ఫోన్: 551, తెనాలి (ఎ.పి.)

బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాస్-17

దీర్ఘవ్యాధులకు వుత్తమ సిద్ధ వైద్యము



హస్త ప్రయోగంవల్ల, అతి సంభోగము వలన అంగము చిన్నదై అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక్క డోస్‌తో ఎన్నడూ, కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తిచెందు స్త్రీ, పురుషులు వాడదగినది-స్వస్థులు.) హెర్నియా (గిలక) కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. స్వయంగా రండి.

క్షయ, ఉబ్బస వ్యాధులకు వుచిత వైద్యం - రండి.

బ్రాంచీలు :- తిరుపతి, నెల్లూరు, గుంటూర్లలో త్వరలో తెరువబడును.

అర్ డెడ్!" ఆయన కంఠం జీర బోయి, దారుణంగా పణికింది.

రివ్వున తిరిగి, విసురుగా బయ టకు వడిచాడు జైహింద్.

నోట మాటరాక వేల కూలి పోయింది సీతమ్మగారు.

శిలా ప్రతిమలా అభావదృష్టులు పరపి విల్చుండిపోయేరు జగ న్నాధంగారు.

● ● ●

శివరావూ, శేషుబాబూ సేకరిం చిన సమాచారం వింటూనే జైహింద్ ముఖం కందగడ్డలా ఎర్రబడింది. ఒక్కసారి మిత్ర బృందం అందరివైపూ చూసి, "పదండి" అన్నాడు.

అంతే! సింహాలు ఒళ్ళు విరుచు కున్నాయి.

మీసాలు మెలేశాయి.

జబ్బలు చరచుకున్నాయి.

ముందుకు దూకాయి.

"మేం మీ బాబాతో అర్జంటుగా మాట్లాడాలి. ఓ సారి బయటకు రమ్మను" అన్నాడు శేషుబాబు గుమ్మందగ్గరున్న వాడితో.

"ఇప్పుడు ధ్యానంలో వున్నారు- పిలువడదు. సాయంత్రం నాలు గ్గంటలకే ప్రత్యేక దర్శనం. కావ లిస్తే టిక్కెట్లు కొనుక్కోండి. అయిదున్నరమంచి ఆరింటివరకూ ధర్మదర్శనం. పొండి—పొండి" అన్నాడు వాడు.

"ధ్యానంలో వున్నారా! ఏం ధ్యానం! ధ్యానంలో యింకా పార్టనర్స్ ఎవరు! పంధామయ్య గారి వెర్రి కూతురా! చిదంబరం గారి రెండవ పెళ్ళామా! రాఘవ గారి విధవ చెల్లెలా!" ఓరగా నవ్వుతూ ప్రశ్నించాడు శివరావు.

కావలావాడి ముఖం జేవురిం చింది.

"ఏవిటా ప్రేలావన! తాగొ చ్చావా!" అని అరిచాడు.

"నోర్మూయ్—ముందు వెళ్ళి మీ బాబాని రెండు నిమిషాల్లో బయటకు రమ్మను" అన్నాడు జైహింద్ ఆజ్ఞాపిస్తున్నట్లుగా.

"మూర్ఖత్వంగా ప్రవర్తించి బాబాగారి కోపానికి గురికాకండి. అదుగో అటు చూడండి-ప్రత్యేక దర్శనం కోసం టిక్కెట్లు కొను కుంటున్న వాళ్ళు, ధర్మదర్శనం కోసం యిప్పట్నుంచీ వచ్చి కూర్చుంటున్నవాళ్ళూ వున్నారు. వాళ్ళ కంటె గొప్పవాళ్ళా మీరు!"

"అలాంటి మూర్ఖులుండబట్టే మీ బాబా నాటకాలు సాగుతున్నాయి. అయినా వీడితో మనకేమిటి! లోపల ప్రవేశించండి" అని ఆదే శించాడు జైహింద్.

మిత్ర బృందం ఆనందంగా కేరుతూ, తలుపులు తోసుకుని లోపల ప్రవేశించారు. ప్రతి గదీ కలియ తిరిగారు. విశ్రాంతి తీసుకుంటూన్న శిష్యులు అదిరిపడి లేచారు. ధ్యానంలో వున్న బాబా, అతని ఆడ శిష్యురాళ్ళు ఉలిక్కిపడి లేచి, బట్టలు సవరించుకున్నారు.

"ఎవరు మీరు? ఏమిటీ దౌర్జన్యం?"

వాలిపోతూన్న రెప్పలతో కీచుమన్నాడు బాబా. అతని నోటినుండి వెలువడుతూన్న మత్తు పానీయాల దుర్వాసనకు ముక్కులు మూసుకున్నారు జైహింద్, అతని మిత్ర బృందం.

తలలు వంచుకొని, అర్ధ నగ్న శరీరాలతో, అవమాన భారంతో సిగ్గుతో కుచించుకుపోతూన్న ఆడవారివైపు నడిచాడు జైహింద్. "ఏమమ్మా! భక్తి పేరుతో మీరు సాగిస్తూన్న కామకలాపాలు మీ భర్తలకు తెలిస్తే మీ సంసారాలు వీధులకెక్కుతాయని తెలియనంత మూర్ఖులా మీరు? మీలో పెద్ద కుటుంబాలకు చెందినవారు, పిల్లలున్న వారు, చదువుకున్న వాళ్ళు, దేవుల్లాంటి భర్తలున్నవారూ వున్నారే. అన్నీ వదులుకుని, విలువ దోపిడీయిచ్చి, చివరకు మిమ్మల్ని ఈ మోసగాడికి సమర్పించుకొని, మీరాశిస్తూన్న మోక్షం ఏమిటమ్మా? చెప్పండి!"

"ఒరేయ్! ఎవడ్రా నువ్వు? ఏమిటా ప్రేలాపన? మూర్ఖుడా!" అని అరిచాడు బాబా.

"నేనేమిటో కొద్ది క్షణాల్లోనే చెబుతాను" అని, "ఫ్రెండ్స్! మీ కార్యక్రమం మీరు కానీండి" అన్నాడు.

క్షణాల్లో కిష్కింధాకాండ జరిగిపోయింది.

పెట్టెలు, బట్టలు, సామాన్లు, గిన్నెలు, ముంతలు అన్నీ వెతికి, బంగారు నగలు, స్టీలు—వెండి సామాన్లు, డబ్బు, సారాబుడ్లు, సెంటుసీసాలు, స్మగుల్డు గూడ్స్, సిగరెట్ ప్యాకెట్లు, చాకులు, సెక్స్ పుస్తకాలు... ఒకటేమిటి-సర్వమెత్తా బయటకు తీశారు.

బాబాగారిని ఆదుకోవడానికి వచ్చిన శిష్యబృందాన్ని మెత్తగా తన్నారు.

"ఏం బాబా! దేవుణ్ణి అంటావేం? నీ మహిమ చూపించు. నీ బండారం బయట పెడ్తున్నాం. నిన్ను రచ్చకీడుస్తున్నాం. నీ విశ్వరూపాన్ని భక్త బృందం కనులారా దర్శించే భాగ్యం కలిగిస్తున్నాం..."

"ఆగునీ వాగుడు మూర్ఖుడా!" బాబా మత్తు దిగిపోతుంది. కళ్ళు అగ్ని కణాలు అయ్యాయి. చుట్టూ జరుగుతున్న భీభత్సానికి కోపంతో వణికిపోతూ, కళ్ళెర్రజేశాడు.

"నువ్వు కోపంగా చూపినంతలో వణికిపోడీ జై హింద్ మైడియర్ బాబా! నీ భరతం పట్టడానికే వచ్చాను. చేతనయితే నీ మాయలు చూపించు!" చిరునవ్వు చిందిస్తూ అన్నాడు జై హింద్.

చెయ్యి చాచి, భ్రుకుటి ముడిచి, అరమోడ్పు కనులతో ఏదో మంత్రం జపించాడు బాబా. చేతినుంచి విభూది జలజల రాలింది.

"చూశావా పాపీ!" అన్నాడు బాబా తీక్షణంగా చూస్తూ.

"ఏంవిటి బూడిదా?" అని గొల్లున నవ్వి, "సింగూ!" అని పిలిచాడు జై హింద్.

"అజ్ఞ!" అన్నాడు సింగు ముందుకు గెంతి, ఆంజనేయుడిలా కూర్చొని.

"భగవత్ స్వరూపులైన బాబా గారికి నీ మహిమలు చూపించు" అన్నాడు జై హింద్! సింగ్ తల విసురుతూ.

"అజ్ఞ!" అని చెయ్యి చాపి, 'హ్రాం హ్రీం హ్రూం' అన్నాడు సింగు బాబా మొహం మీదకుచెయ్యి పొడిగిస్తూ. మరుక్షణంలో అతని చేతినుంచి గొలుసు వ్రేళ్ళాడుతోంది.

"చూశావా బాబా! నువ్వు బూడిదని సృష్టిస్తూంటే మా శిష్యుడు బంగారు నగల్ని సృష్టిస్తున్నాడు. ఎవరు గొప్ప?" ఎగతాళిగానవ్వేడు జై హింద్.

"చూసుకో!" అంటూ చేయి చాపాడు బాబా. క్షణంలో అందులో శివలింగం వెలిసింది. "ఇది ఈశ్వరుడి ఆత్మలింగం. నీలాంటి వాళ్ళను ఈ లింగం ప్రభావంతో శిలలుగా మార్చగలను. తెలిసిందా!" అని వురిమాడు బాబా.

"చిత్తం. మీ ప్రభావం మహా గొప్పది. మరి తమరు స్త్రీ భక్తులనే ఎందుకు ఎక్కువగా ఆదరిస్తారు? మీ కటాక్షవీక్షణాలు స్త్రీలకే పరిమితమా? సంసారాలు కూలద్రోయడమే మీ ధ్యేయమా? అవునూ! మీరూ మద్యానికి బానిసలేనా? మీకూ యింతటి సుఖమయిన పానుపు వుంటేగాని నిద్రపట్టదా? వెండికంచాలలో గాని తిండి తినలేరా? స్మగ్లర్లు గూడా మిమ్మల్నీ ఆశ్రయించాయా? సర్వమహిమలూ వున్న మీవద్ద కూడా చాకులు వుండాలా?"

"ఆపింక. విన్నింక క్షమించ

కూడదు" అంటూ మీదకు వురికి, జై హింద్‌ని మెడపట్టి తోసాడు బాబా.

"బాబా! సంతోషం. నా కోరిక నెరవేరడానికి నువ్వే కాలు దువ్వావు. ఇదుగో—నా కరాటే దెబ్బ" అంటూ మీదకు దూకాడు జై హింద్.

కొద్ది నిమిషాలు పెనుగులాట సాగింది ఇద్దరి మధ్యా.

బాబాని, అతని శిష్యుళ్ళని జుట్లు పట్టుకుని బయటకు ఈడ్చుకొచ్చారు జై హింద్-అతని మిత్రబృందం.

బాబా నటన ప్రారంభించాడు. తను కావాలనే లొంగినట్లు చిద్విలాసం చిందిస్తూ చేతులు కట్టుకుని నిల్చున్నాడు.

"అయ్యలారా! అమ్మలారా!

## రచయితలకు మనవి

'విజయ' లో ప్రచురణార్థం పంపే కథలు, నవలలు, కార్టూన్స్, జోక్స్, వ్యాసాలు-ఏవైనా సరే ప్రచురణార్హం కాని వాటిని త్రిప్పి పంపగోరువారు, తగినంత పోస్టేజీ అంటించిన కవర్లను జత చేయవలసిందిగా కోరుతున్నాం. అప్పుడే నిరాకరించిన వాటిని త్రిప్పి పంపటం జరుగుతుంది. ఆ తర్వాత ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి ప్రయోజనముండదు. 'బాపు అభిమానుల పేజీ' లో పాల్గొనే పాఠకులు, తమ సంభాషణలను కార్డుమీద వ్రాసి పంపితే చాలు.

—ఎడిటర్.

రచనలు పంపవలసిన చిరునామా:

ఎడిటర్, 'విజయ'

80-ధనలక్ష్మికాలనీ, మద్రాసు-600 026.

ఇదుగో దైవస్వరూపుడనుకుం టున్న మీ బాబా, తాగిఅ-దవారితో కులుకుతూంటే బయటకు లాక్కొ చ్చాం—ఇతగాడి విజస్వరూపాన్ని మీకు చూపించడానికి. ఇతవి మాయలోపడి, అనేకమంది వని తలు పాడయిపోతున్నారు. ఇత గాడు కరుణతో చూస్తే పిల్లలు పుట్టడమేమిటి? ఇతగాడిచేతముందు కన్యలకు తాళికట్టించి, ముద్దు పెట్టిస్తే వారికి మంచి భర్తలు దొర కడ మేమిటి?" ఇతగాడిచ్చే బూడి దవి మీరు నొసట ధరిస్తే, మీ పాపాలు పటాపంచలవట మేమిటి? ఇతగాడ్ని దూషించిన వారికి ముప్పు తప్పక పోవడమేమిటి? ఇదుగో ఇతను నా శిష్యుడు సింగు. ఈ బాబా చేసిన మ్యాజిక్కులన్నీ చేస్తాడు. చేతుల్లోంచి విభూది రాలు స్తాడు. జుట్టులోంచి శివలింగాల్ని తీస్తాడు. ఇంకా ఏదైనా చేస్తాడు. కాపీ మెజీషియన్ననే చెప్పుకుంటాడు. మీ బాబాని నేను కొట్టాను. కావా లంటే ఈ ద్రోహిని మీ యెదుటనే కాల దన్నుతాను. చేతనయితే నన్ను శపించమనండి. అలా అత గాడు చేయలేని పక్షంలో అతడి ముఖం మీద మీరంతా వుమ్మేసి, రాళ్ళతోకొట్టి, ఊరినుంచి తర మండి."

దిక్కులదిరి పోయేలా, గంభీ రంగా పలికాడు జైహింద్.

బాబా మీదకు దాడి జరుగుతోం దని తెలిసి, వూరు అశేష జనం పోగయ్యారు. అంతా అవాక్కయి, మంత్ర ముగ్ధుల్లా, చేష్టలుడిగి చూస్తూ నిలబడిపోయారు.

"అంతా మాయ" అన్నట్లుగా వేదాంత ధోరణిలో నవ్వి, అందరి వైపూ అభయం చూపించి, లోప లకు నడిచాడు బాబా.

"కొంతైనా అర్థం చేసుకున్నా రనుకుంటాను. త్వరలో నే యింకొంత మీకు అర్థమయ్యేలా చేస్తాను" అని మిత్ర బృందంతో వెళ్ళిపోయాడు జైహింద్.

అయిదు నిమిషాలు భయంకర నిశ్శబ్దం తాండవించింది.

"బాబాగారు ఆగ్రహించారు. ఈ రోజు యిక దర్శనం లేదు" అని ప్రకటించాడు ఒక శిష్యుడు.

నిశ్శబ్దంగా అందరూ వెళ్ళి పోయారు.

బాబాకి జరిగిన అవమానానికి అందరికీ కోపంగావుంది జైహింద్ మీద. అయితే గతంలో అతనిపై తమ మనసుల నిండా నింపుకున్న అభిమానం ఆ కోపాన్ని జయించే స్తోంది. ఏదీ నిర్ణయించుకోలేని అయోమయ స్థితి.

అందరు వెళ్ళిపోయినా ఒకే వ్యక్తి మిగిలిపోయాడు. చెంపల మీదుగా సెలయేరులా కన్నీరు కారుతూండగా చేతులు జోడించి, ఆకులా ఒణుకుతూ, బాబా విడిది చేసిన గృహం వైపు వడివడిగా అడుగులు వేశాడు. ఆయనే జగన్నాధంగారు.

* * *

"స్వామీ! శరణు-శరణు శరణు మహాప్రభో శరణు. మీ పాద దాసుడ్ని. కరుణించండి."

ధ్యాన నిష్ఠలో మునిగివున్న బాబా కనులు సగం విప్పి, తన ముందు సాష్టాంగపడి వున్న వ్యక్తి వైపు దృష్టి సారించి, మంద్ర స్థాయిలో—"ఎవరు నువ్వు?" అన్నాడు.

"మహా పాపిని స్వామీ!" చెంపలు వేసుకున్నారు జగన్నాధంగారు.

"వివరంగా విన్నవించుకోవయ్యా!" అని రహస్యంగా కపి రాదొక శిష్యుడు.

"నా పేరు జగన్నాధం. ఈ వూళ్లో మంచి ప్రాక్టీసువున్న డాక్టర్ని. మీ మహిమ నాకు తెలుసు. మిమ్మల్నే నమ్ముకున్నాను. నన్నూ, నా కుటుంబాన్నీ కరుణించండి."

"పాపినని ఎందుకనుకుంటున్నావు?" తీక్షణంగా చూస్తూ అడిగాడు బాబా.

"ఏం చెప్పను ప్రభూ! ఒళ్ళు కొవ్వెక్కి, ఉచ్చం నీచం విస్మరించి, నేడు మిమ్మల్ని అవమాన పరిచిన జైహింద్ అనబడే ఆ మూర్ఖుడు—నా కొడుకు. అటువంటి దౌర్భాగ్యుడ్ని కన్నందుకు సిగ్గుపడుతున్నాను. అర్ధాయుస్సు పోక ముందే పోతూన్న ఆ చవటని క్షమించి విడిచిపెట్టవలసిందిగా, కడుపు తీపిని చంపుకోలేక మిమ్మల్ని అర్థిస్తున్నాను మహాప్రభూ!" అంటూ వంగి వంగి నమస్కరిస్తూ, చెంపలు పదే పదే వేసుకున్నారు జగన్నాధంగారు.

బాబా కళ్ళు బరువుగా మూతలు పడ్డాయి.

నిమిషం, అయిదు నిమిషాలు, పది, ఇరవై ...అరగంట గడిచింది.

జగన్నాధంగారు భయంతో గజ గజ వణుకుతున్నారు. అలాగే కట్టెలా నిల్చున్నారు.

బాబా కళ్ళు నెమ్మదిగా తెరచుకున్నాయి. చిరు నవ్వొకటి క్షణ కాలం ఆయన పెదాలపై లాస్యం చేసి మాయమైంది.

అంతటా నిశ్శబ్దం.

"కలియుగం. ప్రహ్లాదుడి కడుపున హిరణ్యకశిపుడు జన్మించాడు"

అని వేదాంత పరంగా నవ్వేడు బాబా.

"స్వామీ!" అన్నారుజగన్నాధం గారు అర్థంగాక.

దగ్గరకు రమ్మన్నట్లుగా కళ్ళ తోనే సంజ్ఞ చేసాడు బాబా.

* * *

"రమన్నావటా?" అన్నాడు జైహింద్-వరండాలోనే నిల్చున్న తండ్రితో.

"అవును-అలా కూర్చో."

జైహింద్ అరుగుమీద కూర్చు న్నాడు.

ఓ క్షణం మాటలు లేవు.

"ఈ రోజు నువ్వు చేసిన పని మంచిదేనా?" శాంతంగా అడిగారు కొడుకుని.

"చాలా నాళ్ళ తర్వాత ఈ రోజుకి ఒక మంచి పని చేయ గలిగాను."

"నీ తప్పుకి పశ్చాత్తాప పడ టం లేదన్నమాట?"

"అనుకున్నంత ఫలితం పొంద లేక పోయినందుకు విచారిస్తు న్నాను."

"బాబాని కొట్టడమే నీ ధ్యేయమా?"

"ఎన్నటికీ కాదు. అతని మాయలో పడి ప్రజలు మోస పోకూడదనేది నా కోరిక."

"బాబాని నువ్వు పూర్తిగా అర్థం చేసుకున్నావా?"

"ఎదుట కనిపిస్తున్నంతమట్టుకు నా కర్థమయినా, దాన్ని మించి ఏమీ వున్నట్టు లేదు."

"అవకాశం కల్పిస్తే పూర్తిగా అర్థం చేసుకోవడానికి ప్రయత్ని స్తావా?"

"ఇంకేం వుంది — అర్థమవ డానికి?"

"చాలా వుంది- అర్థమవడానికి, నీ పశ్చాత్తాపానికి అంతుండదు."

"అలాగా!"

"కావాలా అవకాశం?"

"తన గురించి మంచిగా నిరూ పించుకొనే అవకాశాన్ని అతనికి యిస్తున్నా-తీసుకోమనండి."

"నువ్విప్పుడు నాతో బాబా దగ్గరకు వస్తావా?"

"ప్రయోజనం వుంటుందని భావిస్తే నాకు అభ్యంతరం లేదు."

"పద"

"సరే!"

* * *

"ఓహో! ప్రహ్లాదుడి కొడుకు హిరణ్యకశిపుడా" అని పిచ్చిగా వగలబడి నవ్వి, "ఏం-మళ్ళీ దయ చేశాడు? జరిగిన దానికి చెంపలు వేసుకొని, క్షమార్పణ కోరు తాడా?" బెదిరించి చూస్తూ అడి

గాడు బాబా జైహింద్‌ని.

నిటారుగా నిలబడి, తల పంకించి, ఓరగా నవ్వుతూ, "ఏం-మళ్ళీ మందు పుచ్చుకున్నావా?" అన్నాడు జైహింద్.

అతన్ని తన వైపుకి త్రిప్పుకుని గూబ పగలగొట్టారు జగన్నాధంగారు.

"నాన్నా! ఏమిటిది? అతనికి తన గురించి చెప్పుకునే అవకాశం యిస్తున్నాను గానీ, క్షమార్పణ చెప్పుకునేంత సిగ్గుమాలిన పని నేను చెయ్యను. అతగాడలా వాగుతూంటే నేను సహించను." పౌరుషంగా అన్నాడు జైహింద్.

"సహించవురా పాపీ! నువ్వెందుకు సహిస్తావు? నేనేమిటో తెలియజేయాలా?" అంటూ ఆసనం దిగి, ముందుకు నడిచాడు బాబా.

శిష్యబృందం జైహింద్ చుట్టూ వలయంగా నిలబడింది.

జగన్నాధంగారు వణుకుతున్న గొంతుతో అన్నారు—"మహాప్రభూ! ఆ మూర్ఖుణ్ణి క్షమించండి" అని.

వికటంగా నవ్వేడు బాబా చేతులు చాచి.

ఆ చేతులకు యినుప తొడుగు లున్నాయి.

"నీ కొడుకు పాపం పండింది. పాప విముక్తుడ్ని చేసి, మహాభక్తుడుగా పునర్జన్మ నిస్తాను. దైవ భజన చెయ్యి!" గంభీరంగా అశరీర వాణిలా పలికాడు బాబా.

చుట్టూ అయోమయంగా చూశాడు జైహింద్.

---


విజయ

# చందా వివరాలు

| | |
|---|---|
| సంవత్సర చందా | 36 రూ॥ |
| అర్ధసంవత్సర చందా | 18 రూ॥ |
| విడి ప్రతి | 3 రూ॥ |

కళ్ళు మూసుకుని, ధ్యానంలో నిమగ్నుడయ్యాడుజగన్నాధంగారు.

వలయం దగ్గరయ్యింది. బాబా చేతుల్లో జై హింద్ కంఠం!

బాబా పళ్ళు పటపట లాడాయి. కళ్ళు నిప్పులు కక్కాయి.

పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

తండ్రి వైపు జాలిగా చూశాడు జై హింద్.

ఊపిరి అందక, ముఖం రక్తం ముద్దలా మారి, నోరు తెరుచుకుని నాలిక బయటకు సాగి, జై హింద్ నోట్లోంచి తెల్లని నురగ విసురుగా వచ్చి—బాబా ముఖం మీద పడింది.

బాబా పిడికిళ్ళు ఒక్కసారిగా బిగుసుకున్నాయి.

* * *

భూమి ఈనినట్లు వీధంతా జనం.

వీధి మధ్యగా ఎండిన రక్తంలో జై హింద్ శవం.

"దైవ స్వరూపుడయిన బాబా గారిని అవమానపరిచి, విసురుగా బయటకు వచ్చాడు. ప్రమాద వశాత్తూ లారీ క్రింద పడ్డాడు. పాప ఫలితం!" అన్నాడొక బాబాగారి భక్తుడు.

నమ్మని వాడు లేడు-పరిస్థితి క్షుణ్ణంగా అర్థం కాని 'జై హింద్' మిత్ర బృందంతో సహా.

"వెనక నుంచి ఆ తండ్రి పిలు స్తూనే వున్నాట్ట. ఇతగాడు దూకు డుగా బాబాగార్ని తిట్టుకుంటూ వచ్చి లారీ క్రింద పడ్డాట్ట."

"ఈ వార్త వింటూనే సీతమ్మ గారికి హార్ట్ ఎటాక్ వచ్చిందట. హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళారు."

"ఆ తండ్రిని చూడండయ్యా-ఎలా వున్నాడో పాపం!"

అరుగు మీద—స్థంభం దగ్గర, మెడ ప్రక్కకు వాల్చి, రెప్పవాల్చ కుండా కొడుకు శవాన్నే చూస్తూ, ప్రాణముందో లేదో తెలియని పరి స్థితుల్లో కూలబడి వున్నారు జగ న్నాధంగారు.

అంతా గోలగా వుంది.

"బా బా గా రు.....బాబాగారు!" అన్నారెవరో.

గుమ్మం దగ్గర బాబా దివ్య మంగళ విగ్రహం ప్రత్యక్ష మయ్యింది.

అందరికీ అభయం చూపించి, "పాపం నశించింది. అన్యాయం అంతరించింది. మీరంతా ఇక నిట్చింతగా వుండండి" అన్నాడు బాబా చిరునవ్వుతో.

"శరణు-శరణు. దాసోహం!" అంటూ సాష్టాంగ పడ్డారు అందరూ.

క్రొయ్యబారి వున్న జగన్నాధం గారి పెదాల మీద క్షణ కాలం శుష్క హాసం లాస్యం చేసి మాయమైంది. ◆